ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ

**టెండర్ ప్రకటన**

O/o ది డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్,

నెం.ఇ1/797(03)/2026-PNBS/VJA

పి.యస్.బి.యస్/విజయవాడ, Dt.08.05.2026.

ఎ.పి.యస్.ఆర్.టి.సి, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విజయవాడ నందు ఎరైవల్ బ్లాక్ మరియు డిపార్చర్ బ్లాక్ ల లో అమర్చబడిన 58 సర్వీలెన్స్ సి సి కెమెరాలు మరియు సిటీ బస్సు పోర్ట్ నందలి 15 సి సి కెమెరాలు మొత్తం 73 సి సి కెమెరాలు రిపేర్ మరియు నిర్వహణ నిమిత్తం కాంట్రాక్టు కొరకు, రిజిష్టర్ కాబడి, పేరుగాంచిన ప్రభుత్వ/ప్రైవేటు సంస్థలలో మూడు సంవత్సరములు అనుభవం కలిగి ఆసక్తి గల వారి నుండి టెండర్లు కోరబడుచున్నవి.

| క్రమ సంఖ్య | పని వివరములు | చెల్లించవలసిన ధరావతు సొమ్ము (రూ.) |
|---|---|---|
| 1. | ***పని వివరములు**:- పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లో ఎరైవల్ బ్లాక్ మరియు డిపార్చర్ బ్లాక్ లలో అమర్చబడిన 58 సర్వ్ లెన్స్ సిసి కెమెరాలు మరియు సిటీ బస్సు పోర్ట్ నందలి 15 సి సి కెమెరాలు మొత్తం 73 సి సి కెమెరాలు రిపేర్ మరియు నిర్వహణ చేయవలెను. కాంట్రాక్టర్ సంబంధిత రంగము లో మూడు సంవత్సరములు అనుభవం కలిగి వుండవలెను.<br>***నియమించవలసిన పనివార్ల సంఖ్య**:- సిసి కెమెరాల నిర్వహణలో నైపుణ్యం కల్గిన ఇద్దరు సర్వీస్ టెక్నిషియన్లను (సెమి-స్కిల్డ్) రెండు షిఫ్ట్ లలో అనగా ఉదయం 08:00 ల నుండి సాయంత్రం 04:00 ల వరకు మరల సాయంత్రం 04:00 ల నుండి రాత్రి 12:00 ల వరకు సప్లై చేయవలెను. కాంట్రాక్టరు నియమించిన ప్రతి వ్యక్తికి కనీస వేతనము, వేతన చట్ట ప్రకారము చెల్లించవలెను.<br>*కాంట్రాక్టర్ కు నెలవారి రెమ్యునరేషన్ చెల్లించు విధానము లో కాంట్రాక్టు ఇవ్వబడును. నెల వారి కాంట్రాక్టు విలువ తక్కువ కోట్ చేసిన వారికి కాంట్రాక్టు కేటాయించబడును. టెండర్ దారులు సమాన రెమ్యునరేషన్ కోట్ చేసినట్లయితే లాటరీ ద్వారా ఎలాట్మెంట్ చేయబడును.<br>***కాంట్రాక్టు కాల పరిమితి** :- రెండు సంవత్సరములు మరియు కాంట్రాక్టర్ యొక్క సంతృప్తి కరమైన పనితీరు మీద మరియొక సంవత్సరము పాటు పొడిగించబడును. | రూ.1,00,000/- |

(త్రిప్పి చూడుము)

నెం.ఇ1/797(03)/2026-PNBS/VJA

1. పి.యఫ్, ఇ.యస్.ఐ, లేబర్ లైసెన్సు మరియు "సి" కాంట్రాక్ట్ లేబర్ (R&A) ACT,1970 (License of contractor Establishment) కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2. టెండరు దారుడు కాంట్రాక్ట్ పని విలువకు తక్కువ గా కోడ్ చేయరాదు. అట్లు కోడ్ చేసిన యెడల అట్టి టెండర్ ను తిరస్కరించ బడును. సమానముగా వున్నట్లు అయితే లాటరీ పద్ధతి ద్వారా ఎన్నిక చేయబడును.

3. ఒక వ్యక్తి గాని/ఏజెన్సీ/సొసైటి పేరు మీద ఒక టెండర్ ఫారం మాత్రమే ధాఖలు చేయవలెను. ఒకటి కంటే ఎక్కువ టెండర్ ఫారం వేసినచో తిరస్కరించబడును మరియు ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును.

4. కాంట్రాక్ట్ పొందినటువంటి టెండర్ దారు ప్రతి నెల కాంట్రాక్ట్ విలువ మొత్తం మీద జి.యస్.టి కట్టవలెను.

5. ఎట్టి కారణము తెలుపకుండానే టెండర్ ను రద్దు పరచుటకు మేనేజ్మెంట్ వారికి పూర్తి అధికారము కలదు.

6. టెండర్ పొందిన కాంట్రాక్టర్ పనిలో నియమించే ప్రతి ఒక్కరికీ పది లక్షలు (రూ.10,00,000/-) ఇన్సురెన్స్ చేయవలెను.

7. టెండర్ ద్వారా కాంట్రాక్ట్ పొందిన వారు మూడు నెలల రెమ్యూనరేషన్ సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించవలెను.

నియమ నిభంధనలతో కూడిన టెండర్ దరఖాస్తులు డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, పి.యన్.బి.యస్, విజయవాడ వారి కార్యాలయము నందు ది.12.05.2026 నుండి ది.19.05.2026 వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 04:00 గంటల వరకు అన్ని పని దినములలో దరఖాస్తు ఖరీదు రూ.1,770/- (జి.యస్.టి తో కలిపి) చెల్లించి పొందవచ్చును. ధరావతు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, పి.యన్.బి.యస్, విజయవాడ అకౌంటు నెం.41322746617 వారి పేరు మీద తీసి టెండర్ ఫారము తో జత చేయవలెను. సీలు చేసిన టెండర్ దరఖాస్తుల ను ది.20.05.2026 వ తేది మధ్యహ్నం 02:00 గం,, ల లోపు డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, పి.యన్.బి.యస్, విజయవాడ వారి కార్యాలయము నందు ఏర్పాటు చేయబడిన టెండర్ బాక్స్ నందు వేయవలెను. సీలు వేయబడిన టెండర్లు అదే రోజు అనగా ది.20.05.2026 మధ్యాహ్నం 03:00 గం,, ల కు టెండర్ దార్ల సమక్షము లో తెరువబడును.

ఎట్టి కారణము తెలుపకుండానే టెండర్ ను రద్దు చేసే సర్వహక్కులు ఏ.పి.యస్.ఆర్.టి.సి, కి కలవు.

డిప్యూటి చీఫ్ ట్రాఫిక్ మేనేజర్,
పి.యన్.బి.యస్::విజయవాడ